

ఇంగ్లాండులోని థేమ్స్ నదిలో పడవల పందాలు

గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారు ఈమధ్య న్యూఢిల్లీ వెళ్ళినప్పుడు తూర్పు పంజాబు గవర్నరు చందూలాల్ త్రివేది, ఆయన గౌరవార్థ విందుచేశారు. ఆ సందర్భంలో గవర్నరుజనరల్, ఇండియాలో స్విట్జర్లాండు ప్రతినిధి భార్య మదాం డాక్నికర్‌తో కరచాలనం చేస్తున్న దృశ్యమిది. ఇందులో త్రివేది ఎడమవైపునా, స్విస్ ప్రతినిధి డాక్నికర్ కుడివైపునా కనిపిస్తున్నారు.

అమెరికా యుద్ధశాఖ కార్యదర్శి పదవికి అగ్రస్థుడు ట్రూమన్‌చే నామినేట్ చేయబడిన గార్డనర్ గ్రే. సెనేట్ ఆమోదించిన తర్వాత ఇతడు ఈపదవి స్వీకరిస్తాడు.

పిట్టకథ

చిలక-కోకిల తగాదా

పూర్వం గంగానది ఒడ్డున మహాతీవనం అని ఒక పెద్ద అరణ్యం ఉండేది. ఆ అరణ్యంలో అనేకరకాల పక్షులు స్నేహంగా నివసిస్తూ ఉండేవి. కాని అన్నిటిలోకీ ఒక చిలకా, ఒక కోకిల అంటే తక్కిన పక్షులన్నిటికీ చాలా గౌరవం. చిలక సౌందర్యానికి, కోకిల సంగీతానికి పక్షులన్నీ తలలువంచి జోహార్లుచేసేవి. కోకిల తనకింత సంగీతం వచ్చుగదా అన్న గర్వమేలేకుండా నిరాడంబరంగా ఉండేది. చిలకమాత్రం "తనేగదా అందమైనదాన్ని" అని మిడిసిపడేది. పైగా తాను కోకిలకంటే బాగా పాడగలనని డాబులుకొట్టేది. చిలకకూడా బాగానే పాడగలదు. కాని ఆపాటలో తీయదనం హాయీ, లోతూలేవు. చిలక కోకిలని రోజూ ఉడికిస్తూ, జగడం పేసుకునేది. వీటి జగడాలతో అరణ్యమంతా విసుగెత్తిపోయింది.

ఇల్లా ఉండగా ఒకసారి ఆ అటవికి మానససరస్సునుంచిఒకబాటసారివచ్చాడు. ఆ బాటసారి రాజహంస. రాజహంస సకల శాస్త్రాలు, వేదాలూ తెలిసిన జ్ఞాని. సంగీతశాస్త్రంలోనూ నాట్యశాస్త్రంలోనూ నిధి. రాజహంసను గౌరవించి పక్షులన్నీ అడిగాయి.

"రోజూ చిలకా, కోకిలల తగాదాలతో పడలేకుండాఉన్నాము. కాబట్టి సంగీతంలో ఎవరు గొప్పవాళ్ళో తాము నిర్ణయించి, తీర్పు చెప్పాలి."

రాజహంస సరే అన్నది. ఉభయుల్నీ పాడమన్నారు. పాటకచ్చేరీ చేసేవాళ్లు ముక్కు పొడుం పీల్చినట్టుగా చిలక దోరజామపండును తిని తయారుగా వచ్చింది. కోకిల వగరుమామిడి చిగుళ్లు తిని గొంతు సరిచేసుకున్నది.

నండూరి రామమోహనరావు

రెండూ పాడాయి. రాజహంస విన్నది. ఎంత ఆలోచించినా ఉభయుల్లో ఎవరు గొప్పవారో నిర్ణయించలేక పోయింది. కోకిల గొంతులో తీపిదనం వున్నది. చిలక సంగీతశాస్త్రమంతా ఏకరువు పెట్టింది. ఎవరు గొప్పవాళ్ళు ?

రాజహంస ఇంకా బాగా ఆలోచించింది. జీవిత రహస్యాలు రాజహంసకి తెలిసినట్టు మరెవ్వరికీ తెలియవు. ఆలోచించి చివరికిల్లా అన్నది.

"చనిపోయిన మనిషిని తిరిగి ఎవరు బ్రతికించ గలిగితే వారు గెల్చినట్టు." అని పందెం ఇచ్చింది.

చిలకా, కోకిలా సరేనన్నాయి.

అక్కడికి సమీపంలో ఒక నగరంఉన్నది. ఆ నగరంలో ఒక బ్రాహ్మణ యువకుడు చనిపోయాడు. అతనికి క్రొత్తగా పెళ్ళి అయినది. అతని పడుచుభార్య రెండు రోజులనుంచి శవంమీదపడి ఒకటే విధంగా ఏడుస్తున్నది. రాజహంస, చిలక, కోకిల ఆ ప్రదేశానికి చేరాయి. రాజహంస ఆ అమ్మాయినిచూసి ఇలా అన్నది.

ప్రతిజీవికీ చావుతప్పదు. చనిపోయిన జీవి ఎంతఏడ్చినా తిరిగిరాదు. ఎందుకిల్లా రోదిస్తావు."

అప్పుడా అమ్మాయి తన కథ ఇలా చెప్పింది.

"నేను కాశ్మీర్ దేశపు రాజుకుమార్తెను. నాపేరు సుమప్రియ. నేను చిన్నప్పటినుంచీ ఎప్పుడూ పువ్వులతో ఆడుకొనే దానిని. అందుచేత నాకు సుమప్రియ అని పేరు వచ్చింది. ఈయన నా భర్త. బ్రాహ్మణుడు. మేమిద్దరం ఒకరిని ఒకరం గాఢంగా ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నాము. ఈయన శ్రీనగరంలో పువ్వులవ్యాపారం చేస్తూ ఉండేవాడు. రోజూ చాలా అందమైన పువ్వులదండలు గుచ్చి మా అంతఃపురానికి తెచ్చి మాకు అమ్మేవాడు. చిత్రవిచిత్రంగా పువ్వులు గుచ్చగలిగిన ఆయన నేర్పుచూచి నేనాయన్ని ప్రేమించాను. ఆయన దీనవాడు, కులం పేరువాడు అవడం వల్ల మాతండ్రిమా ప్రేమని అంగీకరించలేదు. నివ్వాళ్లో వెలియక ఒకమర్రి పెట్టాడు. మూడు రోజులపాటు మంచినీళ్లు కూడా త్రాగకుండా ఉపవాసంచేసి, ఆ అమ్మాయిని ఎత్తుకొని కొండ శిఖరాన ఉన్న దేవాలయానికి ఎవరైతే ఎక్కి గలరో వారికిచ్చి పెళ్ళి చేస్తానన్నాడు. నేను చిన్నవాణ్ణి. ఇతను పెద్దవాడు, నాకంటే ఎక్కువ శౌర్యవంతుడు. నేను మూడు రోజులపాటు ఉపవాసముండి కొండ సగం వరకే ఎక్కగలిగాను, అతడు పూర్తిగా దేవాలయంవరకూ ఎక్కాడు. అందుకని బ్రాహ్మణుడు తన పిల్లను నా అన్నకే ఇచ్చి పెళ్ళి చేశాడు. నాకా సుందరి దక్కలేదన్న కోపంతో నేను, ఒకరోజున నా అన్న నిద్రపోతుండగా ఒక త్రాచుపామును బుట్టలో తెచ్చి అతనిమీదికి వదిలాను. అది అతణ్ణి కరిచి చంపేసింది. ఈ సంగతి పతివ్రతయైన అతని భార్య తెలుసుకుని నన్ను పాముగా కమ్మని శపించింది. నా అన్న ఈ జన్మలో ఒక బ్రాహ్మణవంశంలోను, అతని భార్య రాజవంశములోనూ పుట్టారు. నేను పాముగా తిరుగుతూ, పగ వదలక అవకాశంకోసం చూస్తూ, మొన్న అతడు సంపెంగపువ్వులు కోస్తుండగా కరచి చంపాను." అని చెప్పి గబగబ పారిపోయింది.

రాజహంస, చిలుక, కోకిల ఈ కథ యావత్తూ విన్నాయి. సుమప్రియ పడిన కష్టాలకు, ఆమె ప్రేమ ఆ విధంగా భగ్నమైనందుకు కోకిల హృదయం ద్రవించింది. కాని ఎప్పుడూ విలాసంగా, అహంభావంగాఉండే చిలకకి ఈ కథనంతా విన్నా చీము కుట్టినట్లయినా బాధ కలగలేదు. సుమప్రియ తనకంటే అందముగా ఉన్నదా లేదా అని రెప్పవాల్చక ఆమెకేసి చూస్తూ కూర్చున్నది.

రాజహంస బ్రాహ్మణయువకుని బ్రతికించడంకోసమై, పందెం జ్ఞాపకం చేసి, ముందు చిలకని పాడమన్నది. "ఆ, ఇదో లెక్కా !" అంటూ చిలక పాడింది. తన కున్న సంగీత పాండిత్యమంతా ప్రదర్శిస్తూ, వళ్ళూ ముక్కూ తిప్పుతూ, ఊరికే అర్థంలేని ఊకారాలు వేస్తూ చిలక పాడింది. గొంతుక కీచుపోయి, అపస్వరములువస్తున్నా తెలుసుకోకుండా, అదంతా సంగీతమే నన్నట్టు పాడింది. గంటసేపు పాడినా బ్రాహ్మణుడు మళ్ళీ జీవత్వం కలుగలేదు. అలసిపోయి, ముఖం వేలాడేసి మూతుచుకకూర్చున్నది చిలక.

తరువాత కోకిల పాడింది. సుమప్రియ చెప్పిన కథతోను, ఆమె ఏడుపుతోనూ కోకిలకి ఎంతో జాలి ఎంతో బాధకలిగాయి. అందుకని కోకిల పాడినపాట మరీఅద్భుతంగా, అమృతం కాలువలుకట్టినట్టు వచ్చింది. ఆ అమృతం బ్రాహ్మణయువకుని నోట్లోకి ప్రవహించి పాముపిపాన్ని విరిచేసింది. అప్పుడుయువకుడు నిద్రనుంచి లేచినట్లు లేచికూర్చున్నాడు. సుమప్రియ సంతోషంతో నృత్యంచేసింది. రాజహంస ఆమెనిచూసి, "అమ్మా! నీభర్తకిక ఏవిషం వల్లా హానిజరగదు. అతనిపళ్లంతా అమృతంతో నిండిపోయింది." అన్నది. కోకిల నిచూసి "నీకంటే బాగాపాడేవాళ్లు ప్రపంచంలో లేరు."అన్నది.

చిలకతో, "ఇకనైనా బుద్ధితెచ్చుకుని మసులుకో" అని మందలించింది. చిలక మహాసిగ్గుపడిపోయింది తనకుజరిగిన అవమానానికి. ఆసిగ్గుతో దానిముఖం ఎండపండులా ఎర్రబడిపోయింది. ఆ ఎరుపు ఇప్పటికీ తగ్గలేదు.

అమెరికన్ శిల్పం పుట్టు పూర్వోత్తరాలు

(9 వ పేజీ తరువాయి)

తర్వాతను జార్జి బెల్లోస్. ఇతడు ఫిలడల్ఫియా వర్గానికి చెందినవాడు. కాకపోయినా, వీరి శిల్పవిధానాన్ని తీవ్రంగా మెచ్చుకుంటూవుండేవాడు. ఇంతవరకు అమెరికన్ చిత్రకళలో వస్తుగ్రహణంలోను, తూలికాభంగిమాల్లోను ప్రాముఖ్యంవుంటూ వుండేది. ఇప్పుడు బెల్లోస్ ఒక కొత్త సంప్రదాయాన్ని చేర్చాడు. అది వర్ణసంయోజనం. ఒక చిత్రంలో సమైక్యత చిత్రించాలన్నా విరుద్ధ వాతావరణాన్ని కల్పించాలన్నా వర్ణప్రయోగంలో అతడు ధ్వనించడం ప్రారంభించాడు. ఇది అమెరికన్‌లను బాగా ఆకర్షించింది. ఇతణ్ణిగురించి మాట్లాడుతూ పేటన్ బాస్వెల్ ఈలా అన్నాడు. "అమెరికన్ శిల్పులలో ఇతడు కన్స్ బాహ్యప్రకృత్యనుకరణ ప్రవృత్తి, రైడర్ కాల్పనికవాది. బెల్లోస్ నాటకకారుడు. శక్తివంతంగా వున్న ఏ విషయమైనా సరే శిల్పవస్తువుకావచ్చునని బెల్లోస్ వాదం. అందువల్ల ఇది అసభ్యము, ఇది సుందరము అనివున్న భేదభావం లేకుండా అతడు కుంచెను మలుచుకుంటూ వచ్చాడు. శిల్పి చతురుడైతేసరి, అందవికారంగావున్న వస్తువుగూడా సుందరప్రపూర్ణ మౌతుంది."

1913 లో అమెరికాలో ఒక చిత్రకళా ప్రదర్శనం జరిగింది. ఇందులో 1100 ప్రముఖచిత్రాలుప్రదర్శితమైనాయి. ఈ ప్రదర్శనంలో చిత్రాలన్నీ అసభ్యంగా వుంటాయని, ఇంద్రియ ప్రకోపకాలుగా వుంటాయని మడికట్టుకున్న పత్రికలన్నీ వ్రాశాయి. అయినా జనం తండోపతండాలుగా వచ్చి ఈ ప్రదర్శనంలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనం జరిగిన మరుసంవత్సరంలో అమెరికాలో తిరిగి ఇంకోవర్గం చిత్రకారులు బయలుదేరారు.

ఈ వర్గంవారు స్థానికంగావున్న శిల్పాన్ని విదేశ శిల్పపద్ధతులతో పరిపుష్టం చేయాలని భావించారు. వీరిలో ఎడ్వర్డ్ హాపర్, ఛార్లెస్ బర్చ్‌ఫీల్డులు ముఖ్యులు. ప్రపంచంలో తాము చూచినదాన్ని, తెలుసుకొన్నదాన్ని, వీరు చిత్రిరచేవారు. వీరి దృష్టిలో కొంత ఊహ వుండేది. కొంత భావన వుండేది. ఈ ఊహ, ఈ భావన వారి చిత్రాలలో బాగా హత్తుకొని వుంటాయి.

ఇన్నివిధాలుగా ప్రవృద్ధమౌతూవచ్చిన అమెరికన్ శిల్పచ్ఛాయలు ఏ ఒక్క వర్తమానశిల్పిలోనన్నా బాగా హత్తుకొన్నాయా అంటే జాన్ మారిస్‌ను పేర్కొనవలసి వుంటుంది. ఇతడు ప్రకృతికి తన చిత్రాలలో రూపాన్ని కల్పిస్తూ వుంటాడు. సముద్రం, పర్వతం, పచ్చికబయలు, ఆకాశం ఇవి అతని చిత్రవస్తువులు. తన చిత్రాలలో కవిత్వాన్ని ఇతడు అల్లుతూ వస్తాడు. ఇతనితో కొంతవరకు చైనా శిల్పసంప్రదాయం గూడా ఇవాతళించి వున్నట్లు కనపడుతుంది.

ప్రస్తుతం అమెరికాలో చాలామంది శిల్పులున్నారు. చాలా చిత్రాలు వున్నాయి. కరు, వీరి చిత్రాలు అమెరికన్ శిల్పానికి ఒక వైశిష్ట్యాన్ని చేకూర్చాయి. ఊహలోను, కల్పనలోనూ, అమెరికన్ వాసనలను పదవల్లుతూ, ఇది ప్రసంద శిల్పులలో అధునాతనమైనదిగా వెల్లుగొందుతోంది.

ఇస్లాం (తెలుగు)

ఇస్లాం ధార్మిక భక్తివిశ్వాసములు. ఖురాన్ పాక రాజకీయములు, కల్మా, నమాజ్, రోజా, జకాత్, హజ్ మొదలు ప్రేతసంస్కార, ఆచారములవరకు, అరబ్బి, ఉర్దూభాషలకు, సరి అయిన రెండుభాషలో విడివిడిగా అర్థాలతో తెలుపు ఉత్తమోత్తమ గ్రంథము. ప్రతి రు 1-0-0 పోస్టు ఖర్చులు రు 0-6-0.

H. Md. BAIG,
CHIRALA P.O. GUNTUR D.

7 వ పేజీ తరువాయి: స్వధర్మ నిర్వహణ

వొస్తున్న సంస్కారంలో మార్పు జరుగుతుంది. ఈ సత్యాన్ని గుర్తించక, మానవుడు ఎటు పడితే అటు తిరగగల దనుకోవటం, అసలు హెరిడిటీ అనేదే లేదు అనుకున్నట్లు ప్రవర్తించటం, ఈ తుడిచిపెట్టకమీద ఏది పడితే అది వ్రాయవచ్చునని కోవటం ప్రమాదానికి దారి తీస్తుంది. ఈ దృష్టి, జన్మరుబట్టి గుణాలను నిర్ణయించే సిద్ధాంతంమీద ఏహ్యాభావం కొద్దీ, ఇటీవల చాలా ప్రచారంలోకి వొచ్చింది. దాని ఫలితాలనుకూడా మనం ఇప్పుడు అనుభవిస్తున్నాం. అందరూ అన్నిపనులూ చెయ్యటానికి పూనుకొంటున్నారు. ఎవ్వరూ ఏ పనీ సరిగ్గా చెయ్యలేకపోతున్నారు. తాము చేసే పనుల్లో తమకు సుఖం ఉండటం లేదు. దీనికి కారణం వ్యామోహంలో పడిగానీ, మరే ఇతర కారణాలవల్లగానీ, తన స్వభావానికి సరిపడని వృత్తిని ఏరుకోవటమే! "ఈనాడు మతిమంతులు ఏదీ తేల్చుకోలేని సంశయాత్ములుగానూ, మూఢులు కచ్చితమైన అభిప్రాయాలు కలిగి దృఢచిత్తులుగానూ వున్నారు. ఈనాటి మానవుల దురవస్థకు ఇదే కారణం," అన్నాడు బెర్ట్రాండ్ రసెల్. ఇదినిజం. అజ్ఞానులమీద ఎక్కువపుట్టు గుణాలప్రభావమే వుంటుంది. పుట్టినప్పటినుంచీ తమ స్వభావాలకు అనుకూలమైనపనిలో అతుక్కొనిపోతారు. పైకిపోస్తారు. తమకు తెలియనిది వొకటివున్నదని తెలియదు. తెలియనిదాని కోసం పైకానపడరు. వంశపారంపర్యాన్నొచ్చిన తన సంస్కారానికిగానీ, పరిస్థితులకుగానీ విరుద్ధంగా ఆలోచించలేడు. ప్రవర్తించలేడు. అతనిలో ద్వంద్వానికి తావులేదు. ఇంకా చెనక్కుపల్లి వృత్తుల పరిశుదలను పరిశీలిస్తే ఈవిషయం మనకు స్పష్టంగా బోధపడుతుంది. వృత్తులనికి వొకే రంగా పెరిగి అవకాశంవుంది. తగిన జ్ఞానం లేకపోవటవల్ల స్వయంకృషివల్ల మరొకవిధంగా పెరగలేదు. పూర్తిగా ప్రకృతిసిద్ధ ఆధారపడి లేన స్వభావాన్ని బట్టి పెరుగుతుంది. ఒకదారిన నిర్విఘ్నంగా వృద్ధిచెందుతుంది. జ్ఞానంవున్న మానవుడు అల్లాకాదు. అతనికి ఎదురుపెడాపోయే స్వతంత్రత వుంది. అతను పుట్టుగుణాలకు వ్యతిరిక్తంగా ప్రవర్తించగలడు. పరిస్థితులకు విరుద్ధంగా సంస్కరించగలడు. తనబుద్ధిని వికసింపజేసే మార్గాలా, తనస్వభావానికి అనుకూలమైన దారినా నడిచి తన శక్తిని విజృంభింపజేయగలడు. అలాకాక పెడదారులుపట్టి, నాశనంకాగలడు. అనేక దారులు తొక్కగలిగి, సంధియుగంలో పుట్టటంవల్లా, విరుద్ధపృథాలను సమన్వయంచేసి చూడగలిగిన అతీతమానసికశక్తిని సంపాదించక, ఏదారి త్రొక్కాలో నిర్ణయించుకోలేక మతిమంతులు సంశయాత్ములవుతున్నారు. తాము చేయవలసినపనులు అజ్ఞానులకు వదిలి, అజ్ఞానులు చెయ్యవలసినపనులు తమమీద వేసుకొని, అవిసరిగా నిర్వర్తించక ఆత్మద్వేషులవుతున్నారు. జ్ఞానం కంటే అజ్ఞానమే మనకు నొచ్చింది. దీనివల్ల కలిగిన విషఫలితాలను ప్రస్తుతం మనం అనుభవిస్తున్నాం. ఎలెగ్జిస్ కారల్ ఈపరిస్థితిని బహు చక్కగా వర్ణించాడు. "సైన్సు వ్యక్తిని అజలోకి తీసుకోదు. మానవులందర్నీ స్టాండర్డైజ్ చేసి సిద్ధాంతం సృష్టిస్తుంది. కాని మానవులందరూ వొకటికాదు. ప్రతి మనిషికీ వ్యక్తిత్వం వుంటుంది. ఈసంగతి సైన్సు గమనించదు. సంస్థలుకూడా ఈపనే చేస్తున్నాయి. ఫ్యాక్టరీ మొదలైనచోట్ల పనులు చేసే కూలివాళ్ళ సంగతి ఇంతే! మన ప్రస్తుత నాగరికత చేసే మొదటిపని మనుష్యుల్లోని వ్యక్తిత్వం చంపి చదును చెయ్యటం."

ఈవిధానం మానవుని అభివృద్ధికి ఆటంకం. మానవుడు యంత్రంగా తయారైతే భూమికి భారం అవుతాడు. ఇటువంటి నాగరికతకు దాసోహం అనటంవల్ల కొచ్చిన దుష్ఫలితాలను ఈగ్రంథకర్త ఈ విధంగా వర్ణించాడు. "The individual has become narrow, specialised, immoral, unintelligent, incapable of managing himself and his own institutions."

ఈవిధిసుంచి లోకం రక్షింపబడాలి అంటే ముందు మానవుడు రక్షింపబడాలి. మానవుని వ్యక్తిత్వాన్ని పునరుద్ధరించాలి. ఎవరికివారు తమ స్వభావాన్ని తెలుసుకొని, దాని అభివృద్ధికి అవసరం అయిన పరిస్థితులను సృష్టించుకుంటూ తనలాంటి వారితో సన్నిహిత సంబంధం వుంచుకుంటూ జీవయాత్ర సాగించాలి. చరిత్రలో పెద్దపెద్ద విప్లవాలు లేవదీసింది ప్రారంభంలో ఇటువంటి చిన్న గ్రూపులుగానే బయలు దేరాయనే విషయం మనం మరచిపోగూడదు.

మనిషిని ప్రపంచం మధ్య నిలబెట్టి అతనిచుట్టూ, అతని పురోభివృద్ధికి అవసరమైన నాగరికత అల్లాలి. మానవునికి ఒక్క భౌతిక జీవితమేకాదు: ప్రాణమయ జీవితం, మానసిక జీవితం వున్నాయి. అతను అభివృద్ధి చెందాలంటే వీటన్నిటినీ గమనంలోకి తీసుకోవాలి. వ్యక్తులందర్నీ మందగా చూచి అందర్నీ ఒకే రకంగా తయారు చెయ్యటానికి ప్రయత్నించక ఎవ్వరి స్వభావానికి అవసరమైన పరిస్థితులను వారికి కల్పిస్తూ, ఎవరి అభివృద్ధికి అవసరమైన గుణాలువారు పొందేటట్లు చేస్తే ప్రపంచంలో ఆరోగ్యకరమైన రకాలు తయారౌతవి. ఇది దృష్టిలో పెట్టుకొని చూస్తే మొదట ఉదహరించిన భగవద్గీతలోని శ్లోకానికి నూతనార్థం స్ఫురిస్తుంది.

శ్రేయాన్ స్వధర్మో విగుణః
పరధర్మాత్ స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః
పరధర్మో భయావహః

* Man, the unknown